

''పోని మాంసం తినరుకదా. అంతే చాలులే!'' ఇల్లాలి గొంతులో సమాధానపడిన ధ్వని.

''నాకు ఈ మధ్యనే పెళ్ళయింది. కొత్త. కాపురం. మా ఆవిడ రుచులు, అభిరుచులు, అలవాట్లు కోరికల గురించి నాకింకా తెలియదండి. మరి ఆవిడ మాంసం తింటానంటే...'' నీళ్ళు నములుతున్నట్టు మధ్యలో

నే ఆగిపోయాడు.

"రంభా! ఎవరితో మాట్లాడుతున్నావు?" ఇంటి యజమాని లోనుంచి వాకిట్లోకి వస్తూ భార్యను ప్రశ్నించేడు. "ఈ అబ్బాయి వింతగా ఉన్నాడండీ కులం అడిగితే నీళ్ళు నములుతున్నాడు" భర్తవంక ఆపేక్షగా చూస్తు అంది ఆ ఇల్లాలు.

"ఏవండీ! మీ పేరు రంభా?" అమాయకంగా అడిగేడు రవికుమార్. అయిదో తరగతి చదువుతున్నప్పటి నుండి సందేహ నివృత్తి చేసుకోవడం అతనికి అలవాటయిపోయింది.

ఇంటి యజమాని పెద్దగా నవ్వసాగాడు. తెరలు తెరలుగా గదిని శబ్దంతో నింపేస్తూ. ఆ నవ్వుకి అతని బొద్దు మీసం విలవిల లాడిపోతోంది. ఇల్లాలి ముఖంలో ఎరుపురంగు చోటు చేసుకుంది. ఇంటాయన ఎందుకు నవ్వుతున్నాడో రవికి అర్థం కాలేదు. నవ్వి నవ్వి అలసి ఆగిపోయారు. ఇంటి యజమాని.

"భలే వాడివయ్యా! అదో కథ. నేను పెళ్ళి చూపులకు వెళ్ళినప్పుడు మా అమ్మతో సహా మా మేనత్త ఒకామె వచ్చింది. పెళ్ళి చూపులయిపోయి ఇల్లు చేరిన తర్వాత మా మేనత్త "ఒరే! నాగూ పిల్ల రంభలా ఉందిరా. ఒప్పేసుకో!" అంది. ఈమెతో పెళ్ళయిపోయింది. ఆమె ముద్దుపేరు రంభ" ముఖంలో చిరునవ్వు వెలుగుతూంటే అన్నారు ఇంటి యజమాని నాగేశ్వరావుగారు.

"మీ మేనత్త రంభని చూసేరాండి!" ముఖంలో ఆశ్చర్యం కనిపిస్తూంటే అడిగాడు రవి.

మీసాలు కంపించ నారంభించాయి. నాగేశ్వరావు తిరిగి నవ్వనారంభించారు. "భలే వాడివయ్యా! నాకు తెలిసినంత వరకూ రంభని చూసిన వాళ్ళు లేరు మా మేనత్తతో సహా. అందంగా వున్న స్త్రీని రంభ అనడం పరిపాటే అంతే. అది సరే భలేవాడివయ్యా. మీ ఇంటిపేరు, మీ నాన్నగారి పేరు చెప్పు!"

"మా ఇంటిపేరు కంభంపాటి అండీ, మా నాన్నగారి పేరు వెంకటేశ్వర శర్మ అండి. నా పేరు రవికుమార్ అండి. మా ఆవిడ పేరు విజయలక్ష్మి"

"భలేవాడివయ్యా! వెంకటేశ్వర శర్మ కొడుకువా నువ్వు. వీళ్ళు మనవాళ్ళేనే, నీకు ఇష్టమైన రోజున దిగవయ్యా. నీకు తోచినంత అద్దె ఇయ్యి. సరేనా?"

"అలా అనకండి ఇంత అని చెప్పండి. అంత ఇచ్చుకోగలనో లేదో నేను తేల్చుకోవాలిగా?" గొంతులో ఆత్రం ధ్వనిస్తూంటే అన్నాడు రవి.

"భలే వాడివయ్యా" నెలకు మూడొందలు. కరెంటు బిల్లు ఎక్స్ట్రా... సరేనా?"

"భలే వారండి మీరు! చాలా చవుకగా ఇస్తున్నారు నాలుగయిదు వందలయినా చెప్తారనుకున్నాను. వెళ్ళొస్తాను సార్!" నమస్కారం చేసి రవి బయటకు వెళ్ళిపోయాడు.

"మరీ అమాయకుడిలా ఉన్నాడండీ అబ్బాయి. ఆ అమ్మాయి ఒక ఆట ఆడిస్తుందేమో!" ఇల్లాలి గొంతులో ఆత్రుతతో కూడిన సందేహం.

"రంభా! నువ్వు నన్నాడించలేదూ! అలానే..."

"పొండి ఆ కథ మరచిపొమ్మంటే వీలు

దొరికినప్పుడల్లా ఆ కథను గుర్తుచేస్తూ వుంటారు కదండి. మీకంతా వేళాకోళం.''

''ప్రస్తుతంలో జీవించడం కాదు రంభా ! గతంలో మధురస్మృతులను గురుతుచేసుకుంటూ భవిష్యత్తు గురించి కలలు నిజం చేసుకుంటూ పోవాలి. అమ్మాయినుంచి ఉత్తరం వచ్చింది. మరో వారంలో వెళ్ళి పురిటికి తీసుకురావాలి!''

''పెద్ద మనమణ్ణి చూసి ఎన్నాళ్ళో అయినట్టుందండి అమ్మాయి చెప్పినదానికంటే ఒక రోజు ముందే వెళ్ళి అమ్మాయిని, మనవణ్ణి తీసుకురండి''.

అలానే కానీ ఏదీ ఆ కురుల సవరించనీ''

* * *

''లగేజీ లేదు కదా, హాయిగా సిటీ బస్సులో పోదాం జానకీ'' రవి భార్యతో అన్నాడు సందేహిస్తూనే.

''ఏవండోయ్ ! అడ్డమైన వాళ్ళ భుజాల్ని రాసుకుంటూ ఆ సిటీ బస్సెక్కి నిలబడడం నావల్ల కాదు. టాక్సీలో పోదాం పిలవండి!''

''విజయలక్ష్మీ! టాక్సీ చాలా ఖర్చవుతుంది. పోనీ రిక్షాలో పోదామా?''

''భలేవారండి. క్రొత్త పెళ్ళికూతుర్ని ఈ విశాఖ రిక్షాలో లాగిస్తారా, సరే మీ ఇష్టం.''

తన సహజ ధోరణిలో రిక్షా అబ్బితో మూడు నిముషాలు బేరమాడి రిక్షాలో కూర్చున్నారు. భార్య తన ఒడిలో కూర్చుని ఊరు విహారం చేస్తున్న భావన కలిగింది రవికి. సిగ్గుతో ముఖం ఎరుపెక్కింది.

''భలేగా ఉందండి ఏవో అనుకున్నాను. రసికులే. ఆహా వెచ్చవెచ్చగా ఎంత హాయిగా ఉందండి'' రవి తొడలపై అలా రాస్తూ పరవశంగా అంది విజయలక్ష్మి.

హాయి భావన కలుగుతున్నా అందరూ తమవైపు చూస్తున్నారన్న ఊహకు సిగ్గుతో



## ఖైద్ మే హై 'బుల్' 'బుల్'

హర్షద్ మెహతా పేరు యావత్ భారతదేశపు ప్రజలకు తెలిసిపోయిందే. అతని జీవితాన్ని, ఓ పిక్చర్ తీసి సొమ్ము చేసుకోవాలని హిందీ చలనచిత్ర నిర్మాతలు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇంతకీ చిత్రంపేరు ఏం పెట్టాలా అని ఆలోచిస్తుంటే, ఓ పాత హిందీ సినిమాలోని పాట పల్లవి, దీనికి సరిగ్గా సరిపోతుంది అంటున్నారు. అదేనండి ఇటీవల కొత్తగా విడుదలయిన కొత్త హిందీ చిత్రంపేరు. 'ఖైద్ మే హై బుల్ బుల్'.

—ప్రోతూరి.

రవి మనసు బాధపడిపోతోంది. అతని పురుషత్వానికి ప్రేరణ కలిగిస్తున్నాయి విజయ చర్యలు. ఇల్లు ఎంత వేగంగా వస్తుందా అని రవి ఎదురుచూస్తున్నాడు. ఆ ప్రయాణం అంతంలేని ప్రస్తానం కావాలని కోరుకుంటోంది విజయలక్ష్మి.

"ఏవండీ! రిక్షా ఆపి ఆ పూల దుకాణంలో ఓ పదిరూపాయల మల్లెపూలు కొని తెండి" ముద్దు ముద్దుగా రవి తొడపై గిచ్చుతూ అడిగింది విజయలక్ష్మి.

"పది రూపాయల పువ్వులా విజయా... "

"అవసర నస పెట్టక చెప్పినట్టు చేయండి. వెళ్ళండి" రవిని డొక్కలో చేతి మణుకుతో పొడుస్తూ చెప్పింది.

"మొత్తం జంగడిపూలు తీసుకెళ్ళండి సార్, ఇరవై రూపాయలిచ్చి అమ్మగారు ముచ్చట పడి తెమ్మన్నారు"

కలలో సంచరిస్తున్నట్టు కొత్త ఇరవై రూపాయల నోటిచ్చి పూలు తీసుకుని అందించాడు విజయలక్ష్మికి.

"మా మంచివారు మా వారు, ఇలానే నే చెప్పినట్టు చేస్తుంటే మన కాపురం ఐడియల్, మన జీవితం నిత్య వసంతం" రవి భుజమ్మీద తల ఆనించి చిన్నగొంతులో అంది.

రవిలో ఆమెను బలంగా దగ్గరకు తీసుకుని గాఢంగా కౌగలించుకుని ముద్దుపెట్టుకోవాల న్న కోరిక. అతి ప్రయత్నమ్మీద ఆ కోరిక అణచివేశాడు.

"ఏవండీ, రిక్షావాపి ఆ దుకాణంలోకి వెళ్ళి రెండు అగరొత్తులు పెట్టెలు మంచివి కొనుక్కురండి. ఖరీదు గురించి పట్టించుకోకుండా అదిరిపోయే అగరొత్తులు కొనండి ప్లీజ్, వెళ్ళండి."

ఆమె మెత్తని చేయి కొంచం గరవుగా వున్నా గడ్డానికి తగిలేసరికి రవి నరాలు జిల్లుమన్నాయి. కాదనడానికి నోరు రాక రిక్షా నాపించి దుకాణంలోకి వెళ్ళాడు.

"అబ్బాయిని మరీ శ్రమ పెట్టేస్తున్నారమ్మా! కొత్తగా మనువయిందా?" రిక్షా అబ్బి ఎటో చూస్తూ విజయలక్ష్మి నడిగాడు.

"అవును. అది సరే మరీ వెర్రెత్తినట్టు అంత స్పీడుగా తొక్కకు. నింపాదిగా పోనీ, మరో రూపాయి ఎక్కువ ఇమ్మని చెప్తాలే సరేనా!"

ముసి ముసి నవ్వులు నవ్వుతూ రిక్షా అబ్బి సరేనన్నాడు.

"వీలైతే తప్పు తోవన తీసుకెళ్ళి తిప్పి తిప్పి ఇంటికి చేర్చు. ఇంకో రెండ్రూపాయలు ఎక్కువిచ్చేట్టు చూస్తాలే. ఆదివారం రిక్షాలో ఊరేగేందుకు మంచిరోజు సరేనా"

"అలాగే నమ్మగారు! బాబుని మీరు మాటల్లో పెట్టండి. మరో గంటసేపు తిప్పి అప్పుడు ఇంటికి చేరుస్తాను. సరేనా" అని విజయలక్ష్మిని అనుకరిస్తూ అన్నాడు ఇద్దరూ గట్టిగా నవ్వేశారు.

"విజయా! ఇవిగో ఆరు రకాల అగరొత్తులు, నీకు ఏ రకం కావాలో ఎన్ని కావాలో చెప్తే అవి కొనుక్కొస్తాను" ముఖంలో చికాకుకంటే ఆదుర్దా కనబడుతూంటే చెప్పాడు రవి.

"ఒక కుటుంబానికి యజమాని మీరు స్వంతంగా కొన్ని నిర్ణయాలు చేయడం నేర్చుకోండి. ఇదుగో ఈ రకం ఒక

ప్యాకెట్టు, ఈ ప్యాకెట్టు ఒక రకం కొనుక్కురండి''

''విజయలక్ష్మీ! చాలా ఖరీదైనవి...''

''పొదుపు గురించి ఆదివారం మరచిపోండి. సోమవారంనుంచి పొదుపు పాఠాలు నేనే నేర్పుతాను మీకు'' తక్కువ స్వరంలో అని భుజాన్ని పట్టుకుని రవిని షాపువైపు నెట్టింది.

''అమ్మా! బాబు చూస్తే అమాయకుడిలా ఉన్నారు. మీరేమో మహా గడుసు...''

''అవునయ్యా! ఆయన అమాయకులు కాబట్టే నా గడుసుదనానికి ప్రయోజనం వుంటుంది.

''విజయలక్ష్మీ! మళ్ళీ రిక్షా ఆపించి నన్ను పనిమీద పంపిచేయకు. ఆదివారం హాయిగా ఇంట్లో గడిపే బదులు రైల్వే స్టేషన్‌లో, రిక్షాలో గంటలు గడిపేస్తున్నావు...''

''ఇలా నా పక్కన మీరు, మీ పక్కన నేను మన కిరువైపుల ట్రాఫిక్ రొద, ఎంతో హాయిగా ఉందండి, ఏదైనా మాట్లాడండి...''

ఇద్దరూ మాటల్లో పడ్డారు. అమ్మగారు ఆపరా చూసుకుని రిక్షా అబ్బి నిదానంగా రిక్షాలాగుతున్నాడు. చీకటి పడుతూండగా రెండు గంటలయిన తర్వాత రవికుమార్ అద్దెకు తీసుకున్న ఇంటి ముందు రిక్షా ఆపాడు.

''మైగాడ్! అయిదున్నరా స్టేషన్ నుంచి ఇక్కడకు రావడానికి...''

''కాలాన్ని లెక్కించడానికి ఆదివారం చాలదు. రేపటినుంచి టైమ్ టేబుల్ తయారుచేసి ప్రతి నిముషం ' లెక్కిస్తూ కాలం గడుపుదాం కాని పదండి లోపలికి. ఈ చిన్న సూటుకేసు ఆ పూలు పట్టుకుని వెళ్ళండి. రిక్షా అబ్బికి నేను డబ్బులిస్తాలెండి'

ఒక ఇరవై రూపాయల నోటు రిక్షా వాడికిచ్చింది విజయలక్ష్మి.

''అమ్మా! చిల్లర...''

''ఆ నోటు నీదేనోయ్. మారు మాటాడకుండా... అవును, నీకు పెళ్ళయిందా?

# పుణ్యాం



అనుమాన నివృత్తికోసం పూజారిని ప్రశ్నించాడు సూర్యప్రకాష్ ''హుండీల్లో రూపాయి వెయ్యబోయి పొరపాట్న పది రూపాయలు వేశాను... పుణ్యం ఆ మేరకు దక్కుతుందంటారా పూజారిగారూ?
''

''నిస్సందేహంగా రూపాయి పుణ్యమే దక్కుద్దిగాని పది రూపాయల పుణ్యం దక్కదు నాయనా!'' చెప్పాడు పూజారి.

—ఎమ్.బి.కళ్యాణి (బెండమూర్లంక)

''అయిందమ్మగారూ!''

''అయితే ఈ రోజుకు రిక్షా షెడ్ కిచ్చేసి మల్లెపూలు, స్వీట్స్ కొనుక్కుని ఇంటికి వెళ్ళిపో సరేనా!''

నవ్వుతూ వెళ్ళిపోయాడు రిక్షా అబ్బి.

''ఉండండి, ఉండండి హారతి కళ్ళకద్దుకుని లోనికి రావాలి. అమ్మాయి! మీ ఆయన పేరు చెప్పు!''

''కంబంపాటి. రవికుమార్'' ఠక్కున చెప్పింది విజయలక్ష్మి.

''బాబూ! అమ్మాయి పేరు చెప్పు''

''ఈ తంతు అంతా జరిగిపోయిందండి. అయినా నా పేరు మీకు ఇంతకుముందే చెప్పానుగా!'' నసుగుతూ అన్నాడు రవి.

''అమ్మాయి కుండే ధైర్యం లేకపోతే ఎలానయ్యా! చెప్పితేనే లోనికి రానిచ్చేది''

''అవునత్తయ్య గారూ! చెపితేనే లోనికి రానివ్వండి'' ముఖంమీద చిరునవ్వు మెరుస్తూంటే ఇంటావిడకి వంత పాడింది విజయలక్ష్మి.

''దండుపిల్ల విజయలక్ష్మి సరేనా'' విజయలక్ష్మి వైపు చూస్తూ అన్నాడు రవి.

''లేనిపోని పదాలు నా పేరుకు జత చేసి చెప్తున్నారు. కరెక్ట్‌గా చెపితేనే ఎంట్రన్స్!'' బుంగమూతి పెట్టి అంది విజయలక్ష్మి.

''రంభా! ఈ రాత్రికి క్రొత్త దంపతులు మన అతిథులు. భోజనం మన ఇంట్లోనే, సరేనా కోడలు పిల్లా'' ఇంటి యజమాని మాటలకు మౌనంగానే తలూపి అంగీకారాన్ని తెలియజేసింది.

''సామానంతా ముందే పార్శిల్ సర్వీస్‌లో తెప్పించి ఇంటిని చక్కగా సర్ది ఉంచారు కదండీ, మీ ముందు చూపునకు నా జోహార్లు...''?

కోపంగా విజయలక్ష్మి జడను పట్టుకుని తన వైపునకు లాక్కున్నాడు. రవి ఇంకేదో చెయ్యబోయేంతలో

''ఆగండి! మనిషి సున్నితంగా అగుపిస్తారు కాని చేతల్లో ఇంత మోటు తనమా వేన్నీళ్ళు కాస్తాను. మీకు తలంటి నేను తలంటి స్నానం చేస్తాను. తరువాతే మీ ముద్దు ముచ్చట్లు'' రవి చుబకం పట్టుకుని గాలిలోనే ముద్దిచ్చి వంటింట్లోకి నడిచింది విజయలక్ష్మి.

గునిసి గునిసి కాదని కాదని తలంటు కొప్పుకున్నాడు రవి.

ఇద్దరూ బాత్‌రూమ్‌లోకి వెళ్ళారు. (నూతన దంపతులు బాత్రూమ్‌లో ఏం చేస్తారో పాఠకుల ఊహకే వదలాలి కాని రచయిత చెప్పడం సబబు కాదు)

''తృప్తిగా మొహమాటం లేకుండా భోం చెయ్యాలి. విజయలక్ష్మి! మా అబ్బాయికి ఏడాది తిరక్కుండా బాబును ఇవ్వాలి. సరేనా!'' ఇంటావిడ మాటలు. రవి సిగ్గుతో తలొంచుకున్నాడు. విజయలక్ష్మి చిరునవ్వుతో సరిపెట్టేసింది.

వదులుగా వేసిన జడ. తలలో మల్లెలు తెల్లటి చీర. మాచింగ్ బ్లౌజ్ లైటు కాంతిలో మెరిసిపోతోంది విజయలక్ష్మి. నిగ్రహం కోల్పోయిన రవి ఆమెను కౌగిల్లోకి తీసుకున్నాడు.

మల్లెల వాసన నిండిన కురులతో ఆరంభించి ఆమె తనువంతటిని ముద్దులతో నింపేశాడు.

''ఏవండీ! ఇంటావిడ మాటలు గుర్తున్నాయా?''

''ఏదో పాతకాలం మనుషుల మాట పట్టించుకోకు...'' తన ప్రేమ కార్యాన్ని ఆపకుండానే అన్నాడు రవి.

''పోనీ ఓరల్ కాంట్రాసెప్టివ్ వాడ్డం మానేసేదా?'' స్త్రీ సహజమైన మాతృవాంఛ మనసులో మెదులుతూంటే అడిగింది విజయలక్ష్మి.

''విజయా! ఏడాది తర్వాతనే పిల్లల గురించి ఆలోచన ప్రస్తుతం...'' ఆమెను ఉక్కిరి బిక్కిరి చేస్తూ ఆగాడు రవి.

''మీరు మీరు... మై డార్లింగ్ హజ్ బండ్'', రవి చేతలకు పరవశిస్తూ అరమోడ్పు కన్నులతో అంది విజయలక్ష్మి.

*

